## కరెంట్ కష్టాలు పూర్తిగా తొలగినయ్..



కేసీఆర్ సీఎం అయినంక కరెంటు కష్టాలు పూర్తిగా తొలగినయ్. గతంలో తిండీ తిప్పలు మానేసి రాత్రీ పగలనకుండా పొలం గట్లమీదనే జాగారం చేసెటోళ్లం. కరెంటు ఎప్పుడొస్తదో ఎప్పుడు పోతదో దేవునికే ఎరుక. ఒక వేళ వచ్చినా మడి తడవక ముందే మళ్లీ పోయేది. గిప్పుడు గా బాధలు అసలే లేవు. కరెంటు మంచిగుంటాంది. కోతలు లేక పోవడం వల్ల పుష్కలంగా నీళ్లు పారి పంటలు బాగా పండుతానయ్. గిప్పుడు కాంగ్రెసోళ్లు ఊళ్లమీదికి వచ్చి మూడు గంటలు, 10 హెచ్‌పీ మోటర్లని అక్కరకు రాని, అర్థం లేని ముచ్చట్లు చానా చెప్తాండ్రు. గా మోసం మాటలు నమ్మేదే లేదు. మళ్లీ కేసీఆర్ సార్ పాలనే రావాలె. ఆయనకే మళ్లా మా ఓటు.

**- యర్రంకని పురుషోత్తం, మల్లూరు, మంగపేట మండలం.**

## ధరణి పోతే అధికారుల చుట్టూ తిరగాలె..



ఏటూరునాగారం, నవంబర్ 22 : ధరణి పోర్టల్ తీసేస్తే అధికారుల చుట్టూ తిరగాలి. కార్యాలయాల్లో వారు దొరకరు. భూమి పట్టాలు మార్పిడి చేసుకోవాలంటే అధికారులు ఎంక్వయిరీలు అంటరు. ఎన్నో తిరకాసులు పెడ్తరు. ధరణి రాగానే మా వారసత్వానికి సంబంధించిన భూములు వెంటనే ధరణి పోర్టల్‌లోకి రావడంతో పట్టా పుస్తకాలు ఇచ్చారు. దీని ద్వారానే రైతు బంధు పడుతుంది. ఊర్లల్లో పంచాయతీలు లేకుండా ఉంది. ధరణిని కాంగ్రెస్ తొలగిస్తా నంటుంది. దీనిని ఎత్తేస్తే రైతులను ఇబ్బంది పెట్టినట్టే. మళ్లీ పట్వారీ వ్యవస్థ నష్టమే. ధరణి మంచిగా పనిచేస్తున్నపుడు దానిని తొలగించాలనే నిర్ణయం సరైంది కాదు. రైతులను గోసపెట్టినట్లే.

**- నల్లబోయిన నాగార్జున్, చిన్నబోయినపల్లి, ఏటూరునాగారం.**





23ఎంఎల్‌జీ03ఏ: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడితో పార్టీలో చేరిన వారు



ములుగురూరల్ : శ్రీనివాస్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీటీసీ తదితరులు

# బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న వలసలు

■ **వివిధ పార్టీల నుంచి భారీగా చేరికలు**

ఏటూరునాగారం, నవంబర్ 23 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా పార్టీలో చేరుతున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన మాజీ వార్డు సభ్యుడు వావిలాల ఎర్రముత్తయ్య కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే వార్డులోని 50 మంది కూడా బీఆర్ఎస్‌లో గురువారం చేరగా, వారికి బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ చేస్తున్న పరిపాలన నచ్చి పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపాయన్నారు. ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎండీ ఖాజాపాషా, వలీబాబా, తాడూరి రఘు, దనపునేని కిరణ్, సప్పిడి రాంనర్సయ్య, శ్రీనివాస్, రామకృష్ణ, లాలు తదితరులు పాల్గొన్నారు.

**ములుగులో..**

ములుగు రూరల్ : ములుగు జిల్లా కేంద్రంలోని సఫాయివాడకు చెందిన కాంగ్రెస్ నాయకుడు పారునందుల శ్రీనివాస్ గురువారం ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు యూనుస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు వారు శ్రీనివాస్‌కు గులాబీ కండువా కప్పిలోకి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు యాకూబ్, కుమార్, పాషా, సూరబోయిన సాంబయ్య, కోడెపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**వెంకటాపూర్‌లో..**

వెంకటాపూర్ : మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో రామప్ప నీటి సంఘం మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగిలి పర్వతాలు పార్టీలో చేరగా, ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి బీఆర్ఎస్‌లో చేరానన్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు జహీర్‌పాషా, దగ్గు ప్రభాకర్, ఎండీ రహీం, చీకుర్తి మధుయాదవ్ పాల్గొన్నారు.

**కన్నాయిగూడెంలో..**

కన్నాయిగూడెం : సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుందని తెలుసుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీలో చేరినట్లు రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య అన్నారు. గురువారం పార్టీ మండలాధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, ఎంపీటీసీ ఆలం నర్సక్క, రాంబాబు ఆధ్వర్యంలో భూపతిపురం నుంచి వంద మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బుచ్చయ్య మాట్లాడుతూ రైతును రాజు చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. దీంతో పాటు అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కావిరి చిన్నికృష్ణ, శ్రీనివాస్, కృష్ణారావు, వెంకటయ్య, రాంబాబు, నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, నాయకులు



పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పల్లా బుచ్చయ్య

# ఊరూరా బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

వెంకటాపూర్ : బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం శ్రేణులు గురువారం విస్తృత ప్రచారం చేశారు. మండలంలోని నర్సాపూర్‌లో జడ్పీటీసీ గై రుద్రమదేవీఅశోక్, లక్ష్మీదేవిపేటలో రాష్ట్ర నాయకుడు సూర్యనేని మురళీధర్‌రావు, సర్పంచ్ గట్టు కుమారస్వామి, గుర్రంపేటలో భూపాలపల్లి జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కొయ్యడ కుమారస్వామి, శ్వేతారవీందర్, నల్లగుంటలో సర్పంచ్ మందల సుచరితాశ్రీధర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్లు మాడుగుల రమేశ్, గోపాల్‌రావు, సాదా యాదగిరి, వెంకటాపూర్‌లో సర్పంచ్ మెడబోయిన్ అశోక్, ఎంపీటీసీ పోశాల అనితావీరమల్లు, కూరెళ్ల రామాచారి, సింగరగుంటపల్లి, ఇంచెంచెరువుపల్లి గ్రామాల్లో నర్సాపూర్ క్లస్టర్ ఇన్‌చార్జి ఆకిరెడ్డి వెంకటరామ్మోహన్‌రావు, రామంజాపూర్‌లో ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య, వెల్తుర్లపల్లిలో సర్పంచ్ జగన్మోహన్‌రావు ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమాల్లో ముక్కెర శ్రీనివాస్, కొర్ర శ్రీకాంత్, పోయేటి రవీందర్, మార్క భాస్కర్, పెరుమాండ్ల సమ్మయ్య, పొట్లపెల్లి కిష్టయ్య, మూల సదయ్య, శివ సమ్మయ్య, ముక్కెర తిరుపతి, మరాడి కమలాకర్, కొర్ర బాలు, వకుళాభరణం శ్రీనివాస్, చల్ల రాజు, కారుపోతుల సత్యం, మూల రత్నాకర్, బొమ్మ రవి, పిట్టల శేఖర్, బండి సురేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

**తాడ్వాయిలో..**

తాడ్వాయి : బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. గురువారం మండలంలోని కామారం, బీరెల్లి, బందాల, కాటాపురం, బయ్యక్కపేట తదితర గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ములుగును జిల్లా చేయడంతో పాటు ఏటూనేనాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా మార్చారని తెలిపారు. ప్రచారంలో నాయకులు సోలం రాము, ప్రేమ్, సాయినాథ్, రోషయ్య, నర్సింగరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తాడ్వాయి : కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న శ్రేణులు



కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారులు

## ఈవీఎంల కమిషనింగ్ పరిశీలన

ములుగు టౌన్, నవంబర్ 23 : ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాంలో నిర్వహిస్తున్న ములుగు నియోజకవర్గ ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు, సీయూల కమిషనింగ్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకుడు సవిన్ బన్సల్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్భంగా ములుగు నియోజకవర్గానికి చెందిన 303 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి (రిజర్వుతో కలుపుకొని) 378 బ్యాలెట్ యూనిట్లు, 378 కంట్రోల్ యూనిట్లు, 425 వీవీ ప్యాట్లను 25 టేబుల్స్ ద్వారా కమిషనింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్వో, ఐటీడీఏ పీవో అంకిత్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల సందర్శన**

ములుగు రూరల్ : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకుడు సవిన్ బన్సల్ గురువారం సాయంత్రం ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. వారి వెంట ఆర్వో అంకిత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డీఎస్ వెంకన్న, అధికారులున్నారు.



ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేస్తున్న మెకానిక్‌లు

## బీఆర్ఎస్‌కు మెకానిక్‌ల మద్దతు

ములుగు రూరల్, నవంబర్ 23 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలోని టూవీలర్ మెకానిక్‌లు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపారు. ఈ మేరకు గురువారం సాయంత్రం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి తమ మద్దతును ప్రకటించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పోచంపల్లికి అందించగా, స్పందించిన ఆయన పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గండ్రకోట సుధీర్‌యాదవ్, వెంకన్న, అంకూస్, మెకానిక్‌లు శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

మంగపేట, నవంబర్ 23 : ములుగు జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని జిల్లా రైతు బంధు సమితి సభ్యురాలు ఉప్పుటూరి లలితమ్మ, భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్కే కుర్బాన్ అలీ, మండల మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు గురువారం కమలాపురం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతతూ లక్ష మందితో నిర్వహించనున్న ఈ సభకు సీఎం కేసీఆర్ రానున్నారని, ఆయా గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. సమావేశంలో బూత్ ఇన్‌చార్జి బానోత్ వస్రాంనాయక్, ఈదునూరి రవీందర్, చీకుర్తి సుధాకర్, తిరుపతి, బాలకృష్ణ, సత్యం, హరీశ్, మల్లేశ్, ప్రతిభ, హర్షవర్ధన్, శ్రీను, నరసింహారావు, సతీశ్, శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.